RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:31 TUESDAY, JUNE 2,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :31 మంగళవారం, జూన్ 2, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వర్షాభావం పై రైతులకు అవగాహన కల్పించాలి: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

వర్షాకాల సన్నద్ధత పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో సమీక్ష జరిగింది. నైరుతి రుతుపవనాలతో వచ్చే వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం, ఇతర అంశాల పై వాతావరణ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సీఎం సూచించారు. తక్కువ నీరు వినియోగించుకునే పంటల పై రైతులకు వివరించాలన్నారు. పంట మార్పిడి ప్రాధాన్యాన్ని అన్నదాతలకు తెలియజేయాలని సీఎం ఆదేశించారు. తెలంగాణలో ప్రాజెక్టుల మెయింటెనెన్స్ పనుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. గేట్లు, నిర్వహణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు అవసరమైన నిధులు తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విపత్తు నిర్వహణ శాఖ వద్ద ఉన్న రూ.1000 కోట్లను నిబంధనల ప్రకారం వినియోగించాలన్నారు.



## యువతకు కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'...!



- రాజకీయాల్లోకి రావడానికి సువర్ణావకాశం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

2

## పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

భౌగోళిక ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి భారతదేశం అత్యంత కీలకమైన పాత్ర పోషించాల్సి ఉందని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ అభిప్రాయపడ్డారు. వేగంగా ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా, బలమైన వాణిజ్య భాగస్వామిగా భారత్ ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. - మిగతా2లో



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు.. అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ మొదటికి వచ్చాయి. శాంతి చర్చలు కొనసాగుతున్న దశలో ఇరు దేశాలు తాజాగా పరస్పర దాడులకు దిగాయి. ఇరాన్‌కు చెందిన రాడార్ వ్యవస్థలు, డ్రోన్ కమాండ్ కంట్రోల్ కేంద్రాల పై అమెరికా సైన్యం దాడులు నిర్వహించింది. దానికి ప్రతీకారంగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అమెరికా సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని - మిగతా2లో



## హైదరాబాద్ సభ పై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా - మిగతా2లో

## పవన్ కల్యాణ్ తెలంగాణలో సభ పెట్టుకోవచ్చు: యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటై పన్నెండేళ్లు పూర్తయిన తర్వాత కూడా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బీఆర్ఎస్ పార్టీ కావాలనే వైషమ్యాలు రెచ్చగొడుతోందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలంగాణలో సభలు నిర్వహించుకోవడానికి ఎలాంటి - మిగతా2లో



## ఎందుకు ఈ నిర్లక్ష్యం: రేవంత్ ప్రభుత్వానికి రాంచందర్ రావు ప్రశ్న



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైస్ మిల్లర్లతో కుమ్మక్కైందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో - మిగతా2లో

## ఎపి, తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెడతామంటే ఊరుకోనేది లేదు: కవిత

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ విస్తరిస్తామని ఎపి మంత్రి లోకేష్ అంటున్నారని, ఇదేమీ సామ్రాజ్యం కాదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలిపారు. తెలంగాణలో నవ నిర్మాణం పేరుతో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సభ పెడతారట అని అన్నారు. ఎపి నేతల పై కవిత వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో - మిగతా2లో



## హామీలు నెరవేర్చాకే ఎన్నికల్లో పోటీ చేయాలి: సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేశాకే భవిష్యత్ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తే ఎన్నికల్లో - మిగతా2లో



## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు..
### అమెరికా-ఇరాన్ మధ్య పరస్పర దాడులు..

-మొదటిపేజీ తరువాయి

దాడి చేసింది. అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తున్న తమ ఎమ్‌క్యూ-1 డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేయడం,ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందన గానే తాము దాడులకు దిగినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఇరాన్‌లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్టు తెలిపింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్టు పేర్కొంది. పూర్తిగా ఆత్మరక్షణ కోసమే ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది . తమ సైనిక కేంద్రాల పై దాడుల కోసం అమెరికా ఉపయోగించిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకున్నామని ఐఆర్‌జీసీ ప్రకటించింది. అమెరికా ఎయిర్‌బేస్‌పై ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ఫైటర్స్ దాడి చేశాయని వెల్లడించింది. అయితే ఏ దేశంలోని ఎయిర్‌బేస్ పై దాడి జరిగిందో ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. కాగా, ఇరాన్ ప్రయోగించిన కొన్ని క్షిపణులను కువైట్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ సమర్థంగా అడ్డుకున్నట్టు కొన్ని గంటల క్రితం వార్తలు వచ్చాయి.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో సభ పెట్టుకోవచ్చు: యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో సభలు నిర్వహించుకోవడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా సభలు పెట్టుకునే హక్కు అందరికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే సభల పేరుతో తెలంగాణను కించపరిచేలా మాట్లాడితే మాత్రం తాము చూస్తూ ఊరుకునేది లేదని ఆయన తేల్చిచెప్పారు. నిన్న మొన్నటి వరకు వైసీపీ అధినేత జగన్ తో కలిసి కేసీఆర్ చెట్టాపట్టాలు వేసుకుని తిరిగిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. నాడు ఏపీ ఎన్నికల్లో జగన్ వ్యతిరేకులను ఓడించడానికి కేసీఆర్ అన్ని విధాలుగా తెరవెనుక సహాయం చేశారని, అలాంటి వ్యక్తులు ఇప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం అంటూ నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎండగట్టారు. రాబోయే ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ముమ్మాటికీ తమ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల కంటే తమ ప్రభుత్వమే ప్రజా సంక్షేమంలో ముందుంటుందని జోస్యం చెప్పారు. పవన్ కల్యాణ్ హైదరాబాద్ సభను వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ఆయన కొన్ని సూటి ప్రశ్నలు సంధించారు. గతంలో ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేదా అని ప్రశ్నించిన యెన్నెం.. స్వయంగా కేసీఆర్ తన కుమారుడికి ఎన్టీఆర్ పై ఉన్న అభిమానంతోనే కేటీఆర్ అని పేరు పెట్టుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అలాంటి నేపథ్యం ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేలా దిగజారుడు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎపి, తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెడతామంటే ఊరుకోనేది లేదు. కవిత

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ కుట్రలతో తెలంగాణపై ఏది పడితే అది మాట్లాడుతున్నారని, 13 ఏళ్లయినా ఎపిలో కనీసం రాజధాని కట్టుకోలేదని విమర్శించారు. ఎపి, తెలంగాణ ప్రజల మధ్య చిచ్చు పెడతామంటే ఊరుకోనేది లేదని కవిత హెచ్చరించారు. వర్షాకాలంలో సచివాలయం లోకి నీరు రాకుండా పవన్, లోకేష్ చూసుకోవాలని, సిఎం ఎపి ఏజెంట్ అందుకే ఆంధ్రా వాళ్ల విగ్రహాలు పెడుతున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాలు అన్నీ కూలగొడతామని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఆంధ్రావాళ్లంతా తమవారేనని, ఆంధ్రావాళ్లను 12 ఏళ్లు కడుపున పెట్టి కాపాడుకున్నామని, ఇకపై కూడా హైదరాబాద్ లోని ఆంధ్రావాళ్లను కాపాడుకుంటామని తెలియజేశారు. ఇక్కడకు రావచ్చు.పోవచ్చు, రొయ్యలు అమ్ముకోవచ్చు, షూటింగ్ లు చేసుకుని పోవచ్చునని, ఎపి నేతలు తమ సచివాలయంలో గరిటె తిప్పుతామంటే కుదరదు అని కవిత హెచ్చరించారు.

## హామీలు నెరవేర్చాకే ఎన్నికల్లో పోటీ చేయాలి: సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

-మొదటిపేజీ తరువాయి

మరోసారి మోసం చేయడానికేనని ఆయన ఆరోపించారు. ఆదివారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం లో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో ఫార్మర్స్ డిస్కం ఏర్పాటు ప్రతిపాదన వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. రైతులకు కేసీఆర్ అందించిన 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు మూడు గంటల కరెంట్ చాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తు న్నారని కేటీఆర్ ఆరోపించారు. "ఫార్మర్స్ డిస్కం అనేది రైతుల మెడకు ఉరితాడు. ఉచిత విద్యుత్‌ను పూర్తిగా ఎత్తివేయడమే దీని అంతిమ లక్ష్యం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సహా ఏ ఒక్క హామీని ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను రైతులు, పట్టణ ప్రజలు కూడా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలతో పరిశ్రమలు పవర్ హాలిడేలు ప్రకటించేవని, రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.

# యువతకు కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'...!

-మొదటిపేజీ తరువాయి

రాజకీయాల్లోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతకు కాంగ్రెస్ పార్టీ సువర్ణావకాశం కల్పిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలతో రూపొందిన 'టాలెంట్ హంట్' కార్యక్రమం వివరాలను వెల్లడించారు. పార్టీ అధికార ప్రతినిధుల నియామకంలో సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకంగా ఉండాలనే రాహుల్ గాంధీ సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా, ప్రతిభతో పాటు సమాజ సేవ చేయాలనే తపన ఉన్న యువతను రాజకీయాల్లోకి తీసుకురావడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు.

**లౌకికవాదం,రాజకీయ అవగాహనకు ప్రాధాన్యం**

టాలెంట్ హంట్ ద్వారా ఎంపికయ్యే అభ్యర్థులకు జాతీయ, రాష్ట్ర రాజకీయాల పై అవగాహన ఉండాలని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమైన లౌకికవాదం పై స్పష్టమైన అవగాహన, సమాజ సేవ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తులను గుర్తించి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించే యువతకు ఈ కార్యక్రమం గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ అనుబంధాల కంటే ప్రతిభ, సామాజిక దృక్పథం, ప్రజాసేవ పట్ల అంకితభావానికే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కొత్త తరానికి నాయకత్వ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## పశ్చిమాసియాలో శాంతికి 'భారత్' ఒక్కటే మార్గం: ఇజ్రాయెల్

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోని అన్ని ప్రధాన వాణిజ్య కూటములతో భారత్ చారిత్రాత్మక ఒప్పందాలను కుదుర్చుకుందని రూవెన్ అజర్ గుర్తుచేశారు. "పశ్చిమాసియా ప్రాంతంలో శాంతిని నెలకొల్పి, తీవ్రవాద శక్తులను అణచివేయగలిగితే.. భారత్ ద్వారా వచ్చే ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు, వస్తు రవాణా వల్ల ఇక్కడి దేశాలన్నీ అద్భుతమైన సంపదను, శ్రేయస్సును అనుభవిస్తాయి. అందుకే ఈ ప్రాంత స్థిరత్వంలో ఢిల్లీ పాత్ర ఎంతో కీలకం" అని ఆయన పేర్కొన్నారు.

**భారతీయుల్లో ఇజ్రాయెల్ పై 'క్రేజీ లవ్'**

ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన దౌత్య బంధాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌పై విమర్శలు వస్తున్నప్పటికీ.. భారత్ నుంచి మాత్రం తమకు అచంచలమైన ప్రజా మద్దతు లభిస్తోందని చెప్పారు. "భారత్‌లో ఇజ్రాయెల్ పట్ల ఒక అద్భుతమైన క్రేజీ లవ్ ఉంది. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంత మంది ఫాలోవర్లు నాకు ఒక్క భారతదేశం నుంచే ఉన్నారు" అని నెతన్యాహు సంతోషం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ సభ పై పవన్ కల్యాణ్ కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం

-మొదటిపేజీ తరువాయి

జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

## ఎందుకు ఈ నిర్లక్ష్యం: రేవంత్ ప్రభుత్వానికి రాంచందర్ రావు ప్రశ్న

-మొదటిపేజీ తరువాయి

రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో కొనుగోళ్లు సాగుతున్న తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. "చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మరి ఇప్పుడెందుకు ఈ నిర్లక్ష్యం?" అని రాంచందర్ రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపైనే ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లను ఆలస్యం చేస్తోందని, దిగుబడికి సంబంధించిన సరైన గణాంకాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రాలు సేకరించిన ధాన్యానికి మాత్రమే కేంద్రం నిధులు రీయింబర్స్ చేస్తుందని, కానీ రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని గుర్తుచేశారు. ధాన్యం తరలింపులో జరుగుతున్న జాప్యం పై బీజేపీ చేసిన ఆందోళనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. బీజేపీ నిరంతరాయంగా చేసిన నిరసనలు, పోరాటాల వల్లే ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించాల్సి వచ్చిందని అన్నారు. బీజేపీ ఒత్తిడి వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం అంతో ఇంతో కదిలిందని చెప్పారు. రైతుల వద్ద మిగిలి ఉన్న ప్రతి ధాన్యం గింజను ఎలాంటి ఆలస్యం లేకుండా తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమావేశంలో (జూన్ 2న) ఢిల్లీలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీతో పాటు పలువురు కేంద్ర సీనియర్ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

## రాయదుర్గం భూములకు భారీ డిమాండ్.. మరోసారి ఆకాశాన్నంటిన ధరలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల ధరలు మరోసారి ఆకాశాన్ని తాకాయి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన భూముల వేలంలో ఎకరాకు రూ.204 కోట్ల ధర పలికింది. దీంతో ఐటీ కారిడార్‌లో భూములకు ఉన్న భారీ డిమాండ్ మరోసారి స్పష్టమైంది. తాజాగా టీజీఐఐసీ 5.09 ఎకరాల భూమిని వేలానికి పెట్టగా, ఈ వేలం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా ఆదాయం సమకూరింది. ఐటీ, వాణిజ్య రంగాల విస్తరణతో ఈ ప్రాంతంలో భూముల విలువలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా, కేవలం రెండు రోజుల క్రితమే నిర్వహించిన మరో భూముల వేలంలో ఎకరాకు రూ.237 కోట్ల రికార్డు ధర పలికింది. ఆ వేలం ద్వారా టీజీఐఐసీకి రూ.1,490 కోట్ల ఆదాయం లభించింది. తాజా వేలం, గత వేలం కలిపి రెండు విడతల్లో టీజీఐఐసీకి దాదాపు రూ.2,500 కోట్ల ఆదాయం సమకూరింది. రాయదుర్గం ఐటీ కారిడార్‌లో భూముల కోసం పెట్టుబడిదారులు, సంస్థలు తీవ్ర పోటీ పడుతుండటంతో భూముల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.

## అన్నదాతకు అండగా ప్రభుత్వం.. చివరి గింజ వరకూ కొంటాం: మంత్రి ఉత్తమ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతం గా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే (మిశ్రా) కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఎల్లమ్మ తల్లి దీవెనలతో కమాన్ నిర్మాణం త్వరలో పూర్తి చేస్తాం

**-తాండ్ర శంకర్ బాబు**

శంకరపట్నం, జూన్ 1, తెలంగాణ పత్రిక.

శంకరపట్నం మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర శంకర్ బాబు సోమవారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మొక్కులు చెల్లించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎల్లమ్మ తల్లి దీవెనలతో ఆలయ కమాన్ నిర్మాణ బాధ్యతను దాతగా స్వీకరించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న కమాన్ పనులను అతి త్వరలో పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని చెప్పారు. అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు వెల్లడించారు. ఎల్లమ్మ తల్లి కృప ఎల్లప్పుడూ ప్రజలపై, తమ కుటుంబంపై ఉండాలని ప్రార్థించినట్లు తాండ్ర శంకర్ బాబు పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్ లో వేగం పెంచాలి

**-వాహనాలు, హమాలీల సంఖ్యను మరింత ద పెంచాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం



టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం ఉన్న బస్తాలను వెంటనే అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గన్నీ సంచులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా పకడ్బందీగా ఏర్పాట్లు

**-మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 1

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్థూపాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ సందర్శించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే అధికారిక కార్యక్రమాల్లో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించనున్న నేపథ్యంలో అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా



అమరవీరుల స్థూపం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పూల అలంకరణ, విద్యుత్ వెలుగులు ఇతర ఏర్పాట్లు,పట్టణ ముఖ్య కూడలిలో విద్యుత్ వెలుగులు సమకూర్చాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించే విధంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భనలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు ప్రశాంత్ రావు, జుంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రోజున దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు చల్లని మజ్జిగను అందజేసి సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వి ఆర్ ఫౌండేషన్‌కు చెందిన పురెళ్ళ గంగాధర్ మరియు



ముంబై వాస్తవ్యులు గుగ్గిళ్ళ రాజవ్వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజ సేవే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్, భక్తుల సేవలో భాగంగా ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు,కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, సరళ, మల్కాపురం ప్రశాంత్, మోత్కుపల్లి శ్రీనివాస్ యాదవ్, వాసాల హరిప్రసాద్, గోట్టే నవీన్, గణేష్ తదితరులు పాల్గొని భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెల్ల రేషన్ కార్డుదారులకు 12 కేజీల బియ్యం, పీడీఎస్ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలి

**-సీపీఎం డిమాండ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి నెలకు 12 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అందించాలని, అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా గతంలో మాదిరిగా 14 రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అందుబాటులో ఉంచాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. రత్నంపేట గ్రామంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్యులు, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు వాటిని కొనుగోలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, కుటుంబాలకు అవసరమైన 14 రకాల వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా తక్కువ ధరలకు అందించా లని కోరారు. ఈ



కార్యక్రమంలో రత్నంపేట గ్రామానికి చెందిన కళ్ళపల్లి మూర్తి, రామంచ శీను, రామంచ ప్రభాకర్, పర్లపల్లి అంజయ్య, మార మైసయ్య, మునీందర్, లింగంపల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేసిన గ్రామ ప్రతినిధులు



శంకర పట్నం, జూన్ 1, తెలంగాణ పత్రిక.

శంకరపట్నం మండలంలోని గూడెపల్లె గ్రామంలో సర్పంచ్ పూర్మ అనుష -భాస్కర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొని బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలో ఇటువంటి సామాజిక సమస్యలపై నిరంతరం అవగాహన కల్పిస్తామని తెలిపారు.

# అంబేద్కర్ యువజన సంఘం

## మహాదిగా అధ్యక్షులుగా దొబ్బల సంజీవ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం మహాదిగ అధ్యక్షుడిగా దొబ్బల సంజీవ్ ఎన్నికయ్యారు, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన ఆచరణలో మహనీయుల ఆశయాల సాధనలో ముందుకెళ్ళుతూ గ్రామ పాలక వర్గం సభ్యునిగా ఉత్తమ సేవలు అందించిన వ్యక్తి చిన్ననాటి నుండే మానవత్వ దృక్పథంతో సేవ కార్యక్రమంలో ముందుంటున్న యువ బహుజన నాయకుడు అయిన దొబ్బల సంజీవ్ ను మహదిగ సంఘం అధ్యక్షులుగా ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా దొబ్బల సంజీవ్ మాట్లాడుతూ నా పైన నమ్మకం తో అధ్యక్షులు గా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధి కి మహాదిగా యువతకు ప్రాధాన్యత ఇస్తూ వారి అభివృద్ధి కోసం పాటు పడుతనాని అన్నారు మహనీయుల ఆశయాలకు సాధన కోసం తన కర్తవ్యంన్నీ నిర్వహిస్తన్ననీ అన్నారు వార్డ్ సభ్యులు ఊరు అభివృద్ధి కి కృషి చేశానని అలాగే తన పైన నమ్మకం ఉంచిన మహాదిగా జాతి కోసం అదే విధంగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో దొబ్బల దాస్,రాజయ్య లక్ష్మయ్యా, అమోస్, మహేశ్, లింగయ్య , రాము,దేవయ్య దండు స్వామి,శ్రీను దాస్, ప్రభాకర్, బొద్దు ఆనందం , స్వామి , రాజు, ఒద్యరపు శంకరయ్య, రాజయ్య, గంగయ్య, తదితర పెద్దలు, మరియు యువకులు ప్రశాంత్ ధర్మేందర్, ప్రణయ్, ప్రవీణ్, కార్తీక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



చందూర్ తెలంగాణ పత్రిక జూన్ 1

చందూరు మున్సిపాలిటీలో శ్రీరామ తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ సోమవారం సంఘం సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం అధ్యక్షులు కొలుగూరి రాంగోపాల్, ఉపాధ్యక్షుడిగా నేర్లకంటి కేశవులు,ప్రధాన కార్యదర్శి కల్లెట్ల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా పెండ్యాల నాగరాజు, కార్యదర్శి గంట యాదయ్య, కోశాధికారి కల్లెట్ల శ్రీను, గౌరవాధ్యక్షునిగా కల్లెట్ల పుల్లయ్య, సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్మిక సంఘం అధ్యక్షునిగా గత ఎనిమిది సంవత్సరాల నుండి ఏకగ్రీవంగా కొలుగూరి రాంగోపాల్, ఎన్నుకోవడం హర్షనీయం అలాగే నూతన అధ్యక్షులు రాంగోపాల్ శ్రీరామ తాపీ కార్మిక సంఘానికి ఎల్లవేళలా ముందుండి కార్మికుల గురించి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ముందుండి అన్ని విధాలుగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తారని అన్నారు కమిటీ అయిన పిదప కార్మికులందరూ కమిటీకి శుభాకాంక్షలు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన గీతా కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

చండూరు తెలంగాణ పత్రిక జూన్ 1



అర్హులైన గీతా కార్మికులందరికీ పెన్షన్ అందించాలని కల్లుగీత కార్మిక సంఘం చండూరు మండల అధ్యక్షులు తాందారి యాదయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మొగుదాల వెంకటేశం గౌడ్ సోమవారం నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి నూతన పెన్షన్ కోసం గీత కార్మికులు 55 సంవత్సరాలు నిండిన కార్మికులు కొత్త పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు అని పెన్షన్ ఇవ్వడంలో గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఇప్పటికైనా అర్హులను గుర్తించి గీత కార్మికులకు పెన్షన్ ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి అంగవైకల్యానికి గురైన వారు, మృతి చెందిన వారికి ఎలాంటి బీమా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదవశాత్తు జరిగిన కుటుంబాల వారు వీధిన పడే అవకాశం ఉందని గుర్తు చేశాడు.గీత కార్మికులకు ప్రభుత్వం 10 లక్షల రూపాయల భీమ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ యొక్క హామీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎండల నుంచి ఉపశమనం కల్పిస్తున్న అవుటుపల్లి రోజూ 200 మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

కొత్తగూడెం, జూన్ 1: (తెలంగాణ పత్రిక)



గత పార్లమెంట్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అవుటుపల్లి తన సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఏప్రిల్ 1వ తేదీ నుంచి నేటి వరకు ప్రతిరోజూ సుమారు 200 మజ్జిగ ప్యాకెట్లను ప్రజలకు పంపిణీ చేస్తూ దాతృత్వాన్ని చాటుతున్నారు. వేసవి తీవ్రత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్మికులు, ప్రయాణికులు, నిరుపేదలు తదితరులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు దూరంగా నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న అవుటుపల్లి చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత ఇతరులకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. శీర్షిక: "ఎండల వేళ చల్లని సేవ.. రోజూ 200 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న అవుటుపల్లి".

## గంభీరావుపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ శ్రీకాంత్


గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 1



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట నూతన ఎస్సైగా సిహెచ్ శ్రీకాంత్ సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పని చేసిన అనిల్ కుమార్ సిరిసిల్ల సిసిఎస్ కు బదిలీ పై వెళ్లగా రాజన్న సిరిసిల్ల జిల్లా టూ టౌన్ ఎస్ఐగా పనిచేసిన సిహెచ్ శ్రీకాంత్ గంభీరావుపేట కు బదిలీపై వచ్చి సోమవారం రోజున బాధ్యతలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోనీ ప్రజలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ప్రజలు ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడితే సమాచారం అందించాలని గంజాయి లాంటి వాటిని ప్రోత్సహించే వాళ్ళని ఉపేక్షించేది లేదని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా తో పాటు జైలు శిక్ష తప్పదని యువకులు ముఖ్యంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలుపుతూ మండలంలో ప్రతి ఒక్కరు శాంతి భద్రత కోసం తనకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## యూసఫ్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పద్మ

పాపన్నపేట, జూన్ 01:(తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని యూసుఫ్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బెండల పద్మ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు, ఇప్పటివరకు హెడ్మాస్టర్ గా పని చేసిన మాలతీదేవి ఇటీవల పదవి విరమణ చేశారు. దీంతో పద్మ హెచ్ఎం గా మాలతీ దేవి నుండి చార్జి తీసుకున్నారు, ఈ సందర్భంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఘనంగా అమ్మ మాట -- అంగన్వాడి బాట కార్యక్రమం

రెబ్బెన జూన్ 1 తెలంగాణ పత్రిక:

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-4లో సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావులు 'అమ్మ మాట -- అంగన్వాడి బాట' కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలు పునఃప్రారంభమైన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నిరుపేద కుటుంబాలు అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలను చేర్పించాలని సూచించారు. ప్రస్తుతం అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా




భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తున్నామని, పిల్లలకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేసి, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి వేతనాల పెంపు దిశగా కూడా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పిల్లలే నిజమైన ఆస్తి అని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలను ప్లే స్కూళ్లు, అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి మంచి అలవాట్లు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇక జిల్లాలోని రెండు నియోజకవర్గాల గిరిజన కుటుంబాలకు చెందిన సుమారు వెయ్యి మందికి హైదరాబాద్ నగరాన్ని సందర్శించే అవకాశం కల్పిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఎన్నడూ హైదరాబాద్ చూడని గిరిజనులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 01 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి. లక్ష్మీ తాను నాగారం లో కిరాయికి వింటూ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన పద్మ ప్రస్తుతం తనకు రేషన్ దుకాణం ద్వారా సాధారణ కోట మాత్రమే లభి స్తుందని ఒంటరి మహి ళలకు ప్రభుత్వం నిబం ధనలు ప్రకారం నెలకు 35 కిలోల



బియ్యం కార్డు కింద మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ విచారణ జరిపి అంత్యోదయ కార్డు అర్హత మేరకు మంజూరు చేయాలన్నారు. సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన గంధం రాములు గ్రామంలోని హౌస్ నెంబర్ 5-54, లో నివాస గృహంలో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేసారని దీనివల్ల 3,50,000 నష్టం జరిగిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా ?

-మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ ఆగ్రహం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

పెండింగ్ బిల్లుల విడుదల కోరుతూ ఉద్యమిస్తున్న మాజీ సర్పంచులపై ప్రభుత్వం అరెస్టులకు పాల్పడడం దుర్మార్గమని మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నివాసం ముట్టడికి పిలుపునిచ్చారనే ముందస్తు సమాచారంతో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో కరుణాకర్‌ను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాము గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించి మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా




కోరుతున్నప్పటికీ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అరెస్టులకు పాల్పడుతోందని విమర్శించారు. అధికారం లోకి వస్తే నెల రోజుల్లో సర్పంచుల బిల్లులు క్లియర్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, మూడేళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది సర్పంచులు బిల్లుల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. బిల్లులు ఇవ్వకుండా సర్పంచుల చేతులకు బేడీలు వేయడం ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని పేర్కొన్నారు. రేపు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించే ముందు ప్రభుత్వం తన వైఖరిని సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. అరెసు ్టలతో సర్పంచుల ఉద్యమాన్ని అణచివేయలేరని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి సర్పంచుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు సిద్ధం చేయాలి







-ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలి

-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలి

-సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 1 ( తెలంగాణ పత్రిక )

ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి ఆయిల్ పామ్ ప్రైమరీ, సెకండరీ నర్సరీలను, ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి ప్రభుత్వ భూములను, నిర్మాణానికి సిద్ధంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రెబ్బల్ దేవ్‌పల్లి గ్రామంలో 48 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరీని పరిశీలించిన కలెక్టర్, రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేర రైతులకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేయాలని సూచించారు. గత సంవత్సరం 40 వేల మొక్కలను ఇతర జిల్లాలకు సరఫరా చేసినట్లు, వాటిని తిరిగి తీసుకువస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం 20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలపగా, 1,000 ఎకరాలకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ర్యాకల్ దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, మండలంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సిద్ధం చేసి సమర్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో హార్టికల్చర్ అధికారులు ఎస్. మహేష్, జ్యోతి, తిరుమల ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్‌కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఆలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 1.

కోటగిరి మండలంలోని యాద్గార్పూర్ గ్రామంలో గ్రామ దేవతల పండుగను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామస్తులందరూ కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో గ్రామ దేవతలకు నూతనంగా నిర్మించిన ఆలయాల మొదటి వార్షికోత్సవ వేడుకలను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజైన మహాలక్ష్మి ఆలయంలో శివ శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, నవగ్రహ పూజ, హోమము, పుణ్యాహవాచనము, పూర్ణాహుతి, అమ్మవారి అభిషేకము అలంకరణ హారతి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ఆడపడుచులు మంగళహారతులతో స్థానిక చెరువు కట్ట వద్ద గల గంగమ్మ ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి గంగమ్మకు బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ర్యాలీలో ఏర్పాటు చేసిన డీజేలకు మహిళలు యువతను వేసిన స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారు, నల్ల





పోచమ్మ, పెద్ద పోచమ్మ, గంగమ్మ తదితర గ్రామదేవతల ఆలయాల్లో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజారి శివ శాస్త్రి మాట్లాడుతూ..... గ్రామదేవతల కృపా కటాక్షం గ్రామం పై ఉంటేనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.గ్రామ దేవతలకు గ్రామస్తులు నిత్యం పూజలు చేస్తూనే ఉండాలని సూచించారు. ప్రజలు భక్తి మార్గంలో నడిచినప్పుడు భగవంతుడు ఆశీర్వాదం ఉంటుందని చెప్పారు. ఐకమత్యంగా ఉంటు ముందు ముందు మరిన్ని పండగలు చేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ గౌస్, మాజీ సర్పంచ్ కృష్ణ, ఉపసర్పంచ్ లాలయ్య,గ్రామ పెద్దలు కిష్టయ్య, సాయిలు, గంగారాం, సంజీవ్, దాదుసాబ్ చోటు, సయ్యద్, ఆంజనేయులు, శ్యామ్, ఆనంద్, శ్రీధర్, కృష్ణ, దొడ్ల కిష్టయ్య, సాయ గౌడ్, మైబూబ్ , హనుమంతరావు పటేల్, రాజు మహారాజ్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

# సిరిసిల్ల--హైదరాబాద్‌కు అదనపు ఆర్టీసీ బస్సులు

-నడపాలని కలెక్టర్‌కు వినతిపత్రం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అదనపు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరుతూ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్‌కు ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రోగులు మరియు సాధారణ ప్రజలు ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న ఆర్టీసీ బస్సుల సంఖ్య ప్రయాణికుల అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్నారు.ముఖ్యంగా



వేములవాడ నుండి వచ్చే బస్సులు ఇప్పటికే పూర్తిగా నిండిపోయి సిరిసిల్లకు చేరుకోవడంతో ఇక్కడి ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదన్నారు. దీంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. కొన్ని సందర్భాల్లో బస్సుల్లో స్థలం లేక గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల సిరిసిల్ల డిపో నుండి హైదరాబాద్‌కు అదనపు ఆర్టీసీ బస్సులను కేటాయించి, ముఖ్యంగా ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అధిక రద్దీ సమయాల్లో ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కంచర్ల రవి గౌడ్, మట్ట శ్రీనివాస్, బైకని వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-291 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి.

-డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి





జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక


తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోయిన్పల్లి మండలం అనంతపల్లి గ్రామంలో కన్నం సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ మరియు కోచింగ్ సెంటర్‌లో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని అనంతపల్లి జై భీమ్ యూత్ సభ్యులు అల్వాల ధర్మయ్య, గట్టు మునిందర్ సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జాతీయోద్యమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పాత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో చరిత్రపై అవగాహన పెంపొందించడంతో పాటు వారి రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని జాతీయోద్యమ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పాత్ర వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యాసాల రూపంలో వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వా హకులు మాట్లాడుతూ, విద్యా ర్థుల్లో పఠనాభిరుచి, చారిత్రక అవగాహన మరియు సృజనాత్మక రచనా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ



కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరి మృతి

ముధోల్:01జూన్(తెలంగాణ పత్రిక)



ద్విచక్ర వాహనాన్ని అతివేగం, అజాగ్రత్తతో నడిపి ఒకరు మృతి చెందినట్లు ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం తానూర్ మండల కేంద్రానికి చెందిన మిసడే సతీష్ (35) అనే వ్యక్తి లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతుండేవాడు. చీకటైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఫోన్ చేయగా లేపలేదు.సోమవారం ముధోల్ మండల కేంద్రంలోని జటాశంకర్ సమీపంలో రోడ్డు పక్కన సతీష్ చనిపోయి ఉన్నట్లు ఎస్సై తెలిపారు.ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని ఆ జాగ్రత్త, అతివేగంతో మృతుడు సతీష్ నడుపుకుంటూ రోడ్డు పక్కన గల మట్టిదిబ్బను బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వివరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి కుమార్తె ఉన్నారు.

## అనుమతులు లేకుండానే ఐస్ క్రీమ్ తయారీ

-చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటం

-ప్రేక్షక పాత్రలో అధికారులు...!

-కనీసం ఇంటి నంబర్ కూడా లేకుండా కమర్షియల్ గా వినియోగం.



ఆదిభట్ల జూన్ 01 ( తెలంగాణ పత్రిక ):-

ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని కోహెడలో కొన్ని సంవత్సరాలుగా గుట్టుచప్పుడు కాకుండా,నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కొందరు ఐస్ క్రీం తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు.వివిధ శాఖల అనుమతులు లేకుండానే ఐస్ క్రీమ్ తయారు చేసి పిల్లల అనారోగ్యానికి కారణం అవుతున్నారు.ఐస్ క్రీమ్ తయారీ కేంద్రానికి భూగర్భ జల శాఖ,ఫుడ్ సేఫ్టీ,జీఎస్ టీ,స్థానిక మున్సిపల్ లైసెన్స్,పర్యావరణ శాఖ,పరిశ్రమల శాఖ,అగ్నిమాపక శాఖ,ఆహార భద్రతా ప్రమాణాల ప్రణాళిక ...ఇలా కొన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా నిబంధనలు ఉన్నాయి.గ్రేటర్ అధికారులను సంప్రదించగా ట్రేడ్ లైసెన్స్ లేదని కనీసం ఇంటి నెంబర్ కూడా కేటాయించలేదని తెలిసింది.అధికారులు స్పందించి నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ములుగు జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్డ్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూన్ 01:

ములుగు జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ములుగు జిల్లా లైసెన్స్ సర్వేయర్స్ సభ్యులు అందరు ఏకగ్రీవ నిర్ణయంతో ఎన్నుకోవడం జరిగింది. ములుగు జిల్లా కి చెందిన గట్ల తేజేశ్వర్ అధ్యక్షుడు గా, కన్నాయిగూడెంకి చెందిన గజ్జెల ఆనంద్ ఉపాధ్యక్షుడు గా, ఏటూరు నాగారం కి చెందిన బద్ది బుచ్చిబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ గా, జనరల్ సెక్రటరీగా బి బాలరాజు, తదితరులు. ఇతర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ... ములుగు జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ సంక్షేమం, వృత్తి , అభివృద్ధి మరియు సభ్యుల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో అసోసియేషన్ మరింత పురోగతి సాధించాలని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీనియర్ అసిస్టెంట్ సేవలు అభినందనీయం

ముధోల్:01జూన్(తెలంగాణ పత్రిక)



ముధోల్ మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నాజీమోద్దీన్ అందించిన సేవలు అభినందనీయమని ముధోల్ మాజీ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిష త్తు కార్యాలయంలో నర్సాపూర్(జీ) మండలానికి బదిలీపై వెళ్తున్న ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ తన ఎంపీపీ గా చేసిన నాలుగు సంవత్సరాల హయాంలో సీనియర్ అసిస్టెంట్ నాజీమోద్దీన్ మంచి సేవలందించా రన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సహజమని, పనిచేసే చోట మంచి గుర్తింపు తెచ్చుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, నాయకు లు మగ్దమ్, సంజు,గౌతమ్ తో పాటు తదితరులు ఉన్నారు

# కామారెడ్డిస్మశాన వాటిక అభివృద్ధికి మున్సిపాలిటీ పూర్తి సహకారం

-చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి, జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని 8వ వార్డు మున్సిపల్ స్మశాన వాటిక అభివృద్ధిని మున్సిపాలిటీ అడ్డుకుంటోందనే ప్రచారం పూర్తిగా అవాస్తవం అని మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్పుడు ఉమారాణి అన్నారు జూన్ 5న మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశానికే తొలి ప్రాధాన్యత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నిబంధనల ప్రకారం అనుమతులు రాగానే తదుపరి చర్యలు వేగవంతం. డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీలో ఉంది. అన్ని అనుమతులు పూర్తి కాగానే నిర్మాణానికి ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు పూర్తి నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తాం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ధ్యేయం. ప్రజల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. త్వరలోనే ఈ స్మశాన వాటికను అన్ని హంగులతో ఆదర్శవంతమైన సదుపాయంగా తీర్చిదిద్దుతాం అని అభిప్రాయపడ్డారు.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 1

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.

# వృద్ధాశ్రమంలో బీసీ ఉద్యమ నేత పర్శ హన్మండ్లు జన్మదిన వేడుకలు

-వృద్ధులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 1

బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు 50 వ జన్మదినోత్సవ వేడుకలను బీసీ సంఘం నాయకులు సోమవారం రోజున మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో పర్శ హన్మాండ్లు జన్మదినం పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు,బ్రేడ్ పాకెట్స్ పంపిణీ చేశారు , ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు ఎలుక రాజు,పెరిమెల్లి రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం,జిల్లా ఉద్యమం లో పర్శ హన్మాండ్లు పాత్ర కీలకమన్నారు,బీసీ ల చైతన్యానికి,అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న పర్శ హన్మాండ్లు బీసీ ల హక్కుల సాధన కోసం రెండు సార్లు జైలు కెళ్లారన్నారు దళితుల పక్షాన పోరాటం చేస్తున్న క్రమంలో అనేక అవమానాలను భరిస్తూ వారికి అండగా నిలిచిన గొప్ప వ్యక్తి పర్శ హన్మాండ్లు గుర్తు చేశారు జిల్లా కు బీసీ స్టడీ సర్కిల్,బీసీ గురుకులాలు మంజూరు చేయించిన చరిత్ర పర్శ హన్మాండ్లు కే సొంతం అన్నారు,జిల్లా కేంద్రం లో మహాత్మా జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు,తన జీవితాన్ని బీసీ లకే అంకితం చేసిన పర్శ హన్మాండ్లు కు యావత్తు బీసీ సమాజం రుణపడి ఉంటుందని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు

-వట్టిమల్ల గొల్లపల్లి ఉపసర్పంచ్ బండ గణేష్‌తో పాటు 30 మంది కాంగ్రెస్ తీర్థం.. పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆది

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక



వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ మరింత బలోపేతమవుతోంది. నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, ప్రజా రంజక పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బండ గణేష్, నాయకులు నూనె నగేష్, బండ నవీన్ లతో పాటు సుమారు 30 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ?ఈ సందర్భంగా వేములవాడలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వీరందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని, పార్టీ నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత స్థానం మరియు పూర్తి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన వారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వం వర్ధిల్లాలని, జై కాంగ్రెస్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.?ఈ భారీ చేరికల కార్యక్రమంలో కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక సత్యం, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఫిరోజ్ షేక్ పాషా, నాలుక సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కచ్చకాయల బాలరాజు, మల్యాల మనోజ్, నీరటి సురేష్ లతో పాటు పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన పసుపునూరి పద్మ, మహేందర్ దంపతుల కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తోంది. సొంత ఇల్లు, ఇంటి స్థలం కూడా లేకపోయినా తమ కుమారుడు పసుపునూరి శ్రీకాంత్‌ను చదివిస్తూ ప్రోత్సహిస్తున్నారు. మరిమడ్ల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీకాంత్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ మెన్ అండ్ ఉమెన్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-18 విభాగంలో పరుగు పందెంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ విజయంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, శ్రీకాంత్ గ్రామానికి గర్వకారణంగా నిలిచాడని కొనియాడుతున్నారు. అయితే, ఈ ప్రతిభావంతుడైన విద్యార్థి కుటుంబం తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఉండటంతో పాటు నివాసానికి సొంత ఇల్లు కూడా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శ్రీకాంత్‌కు అవసరమైన సహకారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి, నిరుపేద కుటుంబ పరిస్థితిని పరిశీలించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలో కేటాయించిన ప్రభుత్వ ప్లాట్లపై సమగ్ర విచారణ జరిపి, అర్హత మేరకు ఈ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదని, రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీకాంత్ వంటి విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించి వారి కుటుంబాలకు అండగా నిలవాలని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు

# ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యం

-మొక్కలను నాటుదాం, ప్రకృతిని కాపాడుదాం.
-జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూన్ 01:





ప్రకృతి పరిరక్షణే ప్రగతి ప్రణాళిక లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి ప్రకృతిని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, పర్యావరణ మరియు అటవీ శాఖ కార్యక్రమాల ప్రారంభం, సమీక్షకు సంబంధించి జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. వన మహోత్సవం ద్వారా ప్రజల్లో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువత, ప్రజలు వన మహోత్సవ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సులు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు, సైకిల్ ర్యాలీలు, పరిశుభ్రత కార్యక్రమాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల సంపత్ రావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు





-ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం.
-దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.
-జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూన్ 01:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో జాప్యానికి తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఢదే హేమంత్ సహదేవరావు,ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 100 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 25, పెన్షన్లకు 37,ఇతర శాఖలకు సంబంధించినవి 38 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు బేష్

-నిరుపేదలందరికి సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా అడుగులు

-ఆరోగ్య పరీక్షల నిర్వహించుకున్న కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 01 జూన్

కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , సౌజన్యంతో మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరము, నిర్వహించారు.మేడ్చల్ మెడిసిటీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అదనపు కలెక్టర్ నగేష్ వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికి





సంపూర్ణ ఆరోగ్యం అందించే దిశగా రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చిందని ఈరోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి జిల్లా అధికారులతో పాటు ప్రజలకు అన్ని పరీక్షలు నిర్వహించుకున్నారని , అలాగే ఉచితంగా మందులు అందించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డా. శ్రీరాం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. శ్రీనివాస్ రావు, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, ఎస్పై సత్యనారాయణ, సభ్యులు శంకర్ దయాళ్ చారి, తోట శ్రీనివాస్, వేణు పాల్గొని పేషంట్లకు సేవలందించారు.

# త్వరలో గూడూరు పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

-విగ్రహ దాత బుడిగే సతీష్ గౌడ్

-సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

-సర్వాయి పాపన్న గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 01

.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు పట్టణ కేంద్రంలో హై స్కూల్ క్రాస్ వద్ద సర్వాయి పాపన్న గౌడ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపన చేతలపెట్టిన, ఈ మహోత్తర కార్యక్రమానికి వత్తాసు పలుకుతూ... సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని, సర్దార్ సర్వాయి పాపన్న వారసుడు, బ్రాహ్మణ పల్లి గ్రామ గౌడ ముద్దుబిడ్డ బుడిగే సతీష్ గౌడ్ బహుకరిస్తానని ప్రకటించారు. తదానంతరం గూడూరు గౌడ యూత్ అసోసియేషన్ సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా శాలవతో



ఘనంగా సన్మానించారు. భవిష్యత్ లో ఇలాంటి మంచి కార్యక్రమాలు బుడిగే సతీష్ గౌడ్ చేపట్టాలని, గౌడ కులస్తులు అందరికీ ఆదర్శంగా నిలవాలని గౌడ యూత్ అసోసియేషన్ , గౌడ కుల పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పానుగంటి రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, కోశాధికారి పూజారి సందీప్ గౌడ్ తో పాటు, గౌడ కుల పెద్ద మనుషులు మేరుగు మల్లయ్య గౌడ్, సమ్మెట సాంబయ్య గౌడ్, పానుగంటి వీరస్వామి గౌడ్, సమ్మెట వెంకటయ్య గౌడ్, మేరుగు కట్టమల్లు గౌడ్, గోడిశాల సారయ్య గౌడ్, పొన్నం వెంకన్న గౌడ్, తాళ్లపల్లి రవి గౌడ్, బాలగోని శ్రీధర్ గౌడ్, బత్తునీ శంకర్ గౌడ్, ముంజల సదానందం గౌడ్, పూజారి విష్ణు గౌడ్, పుల్లూరు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను డివిజన్ పరిధిలోనే సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలి

కామారెడ్డి ,జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల ప్రజలు ప్రజావాణి దరఖాస్తుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని డివిజన్ రావాలి అక్కడే దరఖాస్తులు అందజేసి సమస్యను పరిష్కరించు కోవాలనివ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావద్దు స్థానిక స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి అనికామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ఇన్‌చార్జ్) ఎన్.వి. గిరి, జిల్లా పరిషత్ సీఈఓ చందర్‌లతో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 105 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్‌లలో కూడా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా డివిజన్‌ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత డివిజన్ కార్యాలయాల్లోనే సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం అనవసరంగా వ్యయప్రయాసలకు గురై జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని, స్థానిక స్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకునే



అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రేరిని శత నృత్య వైభవం





మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 1:(తెలంగాణ పత్రిక):-

పేరిణి శత నృత్య వైభవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హౌసింగ్ బోర్డ్ లో ఆదివారం రాత్రి సిరిమువ్వ నాట్యాలయ పదవ వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తడకమళ్ల రామచంద్రరావు పుల్లపట్ల లక్ష్మీనారాయణ శర్మ, సూదిని వెంకటరెడ్డి హాజరైన ఈ కార్యక్రమానికి సిరి మువ్వ నాట్యాలయ వ్యవస్థాపకులు కలకొండ రాము మాట్లాడుతూ ఒకే వేదికపై వందమంది చిన్నారులచే అష్ట దిగ్పాలకులను సాంప్రదా యంపై 40నిమిషాల నృత్య ప్రదర్శనను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు కోసం చిన్నారులచే కన్నుల పండగగా అంగరంగ వైభవంగా నృత్య ప్రదర్శనను నిర్వహించారు. తెలంగాణ శాస్త్రీయ నృత్యం మైన పెరిని నాట్యాన్ని అష్టదిక్పాలకులుగా ప్రదర్శించటం చారిత్రాత్మక ఘట్టమన్నారు. చిన్నారుల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గత మూడు నెలలుగా సాధన చేస్తూ ఈ నృత్యం పై మెలుకువలు నేర్చుకొని ప్రదర్శించడంతో తల్లిదండ్రులు ఎంతో ఆనందపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ వేణుగోపాల్ శర్మ రామవతారం, ఉప్పల శీను, శ్రీనివా స్ రెడ్డి సోమిరెడ్డి, పులి కృష్ణమూర్తి శ్రీనివాస్ శర్మ,వేణుగోపాలరావు, సాయిలు, శ్రీనివాస్ గుప్తా రాయపూడి భవాని,ప్రేరిని సంతోష్ రవితేజ, వరప్రసాద్, ఎంఈఓ వెంకన్న, డాన్స్ స్పోర్ట్ డివిజన్ అధ్యక్షుడు అలుగుబిల్లి వెంకట్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల నూతన తహసీల్దార్‌గా విజయలక్ష్మి

వెల్దుర్తిమండల ప్రతినిధి, జూన్ 01 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల నూతన తహసీల్దార్‌గా శ్రీమతి విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ మండల ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా రెవెన్యూ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలు, ధరణి దరఖాస్తులు, ఆదాయ, కుల, నివాస ధృవపత్రాల జారీ వంటి రెవెన్యూ సేవలను ప్రజలకు సులభంగా అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ల్దుర్తి గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా కృష్ణా పదవి బాధ్యతలు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్01 (తెలంగాణ పత్రిక):



గత కొన్ని ఏళ్లుగా వెల్దుర్తి పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహించిన బలరాం రెడ్డి బదిలీపై శివంపేట మండలం సికింద్లాపూర్ వెళ్తున్న సందర్భంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సర్పంచ్ ఆదర్శ్ ఉపసర్పంచ్ శ్రావణ్ వార్డు మెంబర్ సాకారం శ్రీనివాస్ శాలువాతో సన్మానం చేశారు. పంచాయతీ సెక్రెటరీ చేసిన సేవలు అభివృద్ధి పనులను జ్ఞాపకం చేసుకున్నారు. నూతనంగా బదిలీపై వచ్చిన కృష్ణ కు స్వాగతం పలుకుతూ శాలువలతో సన్మానించారు. వెల్దుర్తికి సేవలు అందించడంలో మా వంతు సహకారాలు ఉంటాయని వారన్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. వెల్దుర్తి గ్రామపంచాయతీ అభివృద్ధికి విధినిర్వహణలో అందరిని కలుపుగోలుగా అంకితభావంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి పై అధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తానని అన్నారు.

# సిరిసిల్ల--హైదరాబాద్‌కు అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని కలెక్టర్‌కు వినతిపత్రం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల నుండి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచడంతో పాటు అదనపు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరుతూ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్‌కు ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, రోగులు మరియు సాధారణ ప్రజలు ప్రయాణిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న ఆర్టీసీ బస్సుల సంఖ్య ప్రయాణికుల అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్నారు.ముఖ్యంగా వేములవాడ నుండి వచ్చే బస్సులు ఇప్పటికే పూర్తిగా నిండిపోయి సిరిసిల్లకు చేరుకోవడంతో ఇక్కడి ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదన్నారు. దీంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. కొన్ని సందర్భాల్లో బస్సుల్లో స్థలం లేక గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల సిరిసిల్ల డిపో నుండి హైదరాబాద్‌కు అదనపు ఆర్టీసీ బస్సులను కేటాయించి, ముఖ్యంగా ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అధిక రద్దీ సమయాల్లో ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కంచర్ల రవి గౌడ్, మట్ట శ్రీనివాస్, బైకని వేణుగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

## కమిషనర్ గా మీ సేవలు మరువలేనివిలి

-బదిలీపై వెళ్తున్న కమిషనర్ జి శ్రీనివాస్ ను సన్మానించిన జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 1:(తెలంగాణ పత్రిక):-
అనతి కాలంలోనే మన్ననలను పొంది మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎన్నో సమస్యలు పరిష్కరిస్తూ ఎన్నో సేవలు చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం వారికి వీడ్కోలు సమావేశం తెలుపుతూ జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ వార్డులలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే సమస్యను తనదైన శైలిలో పరిష్కరిస్తూ అందరి మన్ననలను పొందిన కమిషనర్ బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని వారు అన్నారు. వారు ఇక్కడికి వచ్చి 11నెలలు అయినప్పటికీ ప్రజా ప్రతినిధులను అన్ని రకాల పార్టీల వారిని ఆదరిస్తూ వారి యొక్క సమస్యలను విన్నవించి వెంటనే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు వారు ఎక్కడున్నా వారి యొక్క స్థానం వారిని మరువలేరని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జునయేత్రి ఫౌండేషన్ నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోజు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు పోగుల సందీప్, సభ్యులు రషీద్, గణేష్, షాహీర్, సైలానీ బాబా, శ్రీనివాస్, చందు, హుస్సేన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో కామారెడ్డి వాసికి 24 వ ర్యాంకు

కామారెడ్డి, జూన్1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డిలోని కల్కినగర్కు చెందిన తోట సాయి వినీల్ సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 24వ ర్యాంక్ సాధించాడు. ఈడబ్లయుఎస్ కోటాలో 2వ ర్యాంక్ పొందాడు. జాతీయ స్థాయిలో కామారెడ్డి ప్రాంతాన్ని సుస్థిరంగా నిలిపేలా చేసిన తన కుమారుడి అకుంఠిత దీక్ష, పట్టుదల మర్చిపోలేమని తల్లిదండ్రులు ప్రేమలత, తోట శ్రీనివాస్ లు అన్నారు. గొప్ప విజయంగా భావిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## జేఈ అడ్వాన్స్ 26లో 918 ర్యాంక్ సాధించిన అక్షయ

కామారెడ్డి, జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన నందమూరి మమత ప్రదీప్ దంపతుల కుమార్తె అక్షయ నారాయణ జూనియర్ కాలేజ్ హైటెక్స్ లో చనిపోయింది జాతీయస్థాయిలో 918 ర్యాంక్ సాధించింది ఎంసెట్లో 108 ర్యాంక్ సాధించి అందరి మండలాలు అభినందనలు పొందుతోంది.



## దోమకొండ ఎమ్మార్వో గా స్వప్న బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి ,జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా దోమకొండ ఎమ్మార్వో సుధాకర్ బదిలీ కాగా ఆయన స్థానంలో నిజామాబాద్ కు చెందిన స్వప్న సోమవారం దోమకొండ ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్య వార్డు సభ్యులు ఎమ్మార్వో ను కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సమస్యలు పరిష్కరించుటకు సహకరించాలని ఎమ్మార్వో ను కోరారు.

# ఓదెల మండలానికి నాలుగు ప్రీ ప్రైమరీ పాఠశాలల మంజూరు ఎంఈఓ

ఓదెల జూన్ 01 తెలంగాణ పత్రిక
2026 27 విద్యా సంవత్సరానికి ఓదెల మండలంలోని పెద్దకొమర, ఇందుర్తి ,తారకరామా కాలనీ ఓదెల, మరియు పిట్టల ఎల్లయ్యపల్లి నాలుగు గ్రామాలకు మంజూరు కావడం జరిగిందని మండలం విద్యాధికారి వై వి రమేష్ పేర్కొన్నారు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మండలంలో నూతనంగా నాలుగు ప్రైమరీ పాఠశాలలు మంజూరు కావడం జరిగిందని 2025 26 విద్యా సంవత్సరానికి (1)కొలనూరు ఎస్సీ కాలనీ పాఠశాలకు మరియు(2) పుత్కపల్లి ప్రాథమిక పాఠశాలకు రెండు ప్రీ ప్రైమరీ స్కూళ్లు మంజూరు కాబడి నడుస్తున్నాయి. దీనితో మొత్తం మండలంలో ఆరు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరైనట్లు. తెలిపారు అదే విధంగా ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ప్రభుత్వం పాఠశాలకు అనుగుణంగా ప్రీ ప్రైమరీ పాఠశాలను కూడా మంజూరు చేస్తున్నాయి. కొత్తగా ఏర్పాటు కాబోతున్న పాఠశాలకు ఒక బోధకురాలు మరియు ఒక వ్యక్తి నియమించాల్సి ఉంది త్వరలో పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది. పేర్కొన్నారు దీనికి ప్రత్యేకత ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు కూడా యూనిఫార్మ్ , బ్రేక్ఫాస్ట్ , మిడ్ డే మిల్స్ ఇవ్వబడతాయి. ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు బోధన చేయబడుతుంది. పాఠశాలకు అవసరమైన బోధనోపకరణాలు, ఆట వస్తువులు, అదనపు తరగతి గదులు త్వరలో మంజూరు అవుతాయి. మన మండలంలోని ఆరు ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించవలసినదిగా మండలంలోని ప్రజలను కోరుచున్నాను. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియో



పరుచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసిన వై రమేష్

# 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ త్యాగాలను స్మరించుకుందాం









ఓదెలు జూన్ 01తెలంగాణ పత్రిక
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో విశేష కృషి చేసిన ఉద్యమ యోధులను ప్రజలు స్మరించుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన మహా ఉద్యమంలో ఓదెల మండలం కీలక పాత్ర పోషించగా, ఉద్యమ కార్యక్రమాల్లో ముందుండి నాయకత్వం వహించిన ప్రముఖ ఉద్యమకారుడు గుండేటి ఐలయ్య యాదవ్ సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన రోజుల్లో ఓదెల మండలంలోని యువత, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులను ఉద్యమబాట పట్టించి, రైలు రోకో, రాస్తా రోకో, ధర్నాలు, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో గుండేటి ఐలయ్య యాదవ్ కీలక పాత్ర పోషించారు. ఉద్యమ పిలుపు వచ్చిన ప్రతిసారీ ప్రజలను సమీకరించి తెలంగాణ ఆకాంక్షను బలంగా వినిపించడంలో ఆయన అగ్రగామిగా నిలిచారు. రైలు రోకో కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులతో కలిసి పోరాటం చేశారు. ఉద్యమ సమయంలో ఎదురైన కేసులు, అరెస్టులు, ఇబ్బందులను లెక్కచేయకుండా తెలంగాణ సాధనే లక్ష్యంగా కృషి చేశారు. ఆయనతో పాటు అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, గుర్తింపు, గౌరవం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ద్వారా గుండేటి ఐలయ్య యాదవ్ నిరంతరం కృషి చేస్తూ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారు. ఉద్యమకారుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, చరిత్ర పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుండేటి ఐలయ్య యాదవ్ పిలుపునిచ్చారు. "తెలంగాణ వచ్చింది కాదు... తెచ్చుకున్నాం. ఆ పోరాట గాథను, ఉద్యమకారుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదు" అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో బలమైన ఉద్యమాలు జరుగుతున్న సమయంలో గుండేటి ఐలయ్య ఎక్కడుంటే అక్కడే ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి తనదైన శైలిలో తెలంగాణ ఉద్యమ పోరును నడిపించారని తనతోపాటు మండలంలో అనేకమంది తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేశారని రైల్వే లైన్ పై టెంటు వేసి సహబంతి భోజనం ఎడ్లపండితో నిరసన అనేక ఉద్యమాలతోటే తెలంగాణ ఉద్యమం కొవ్వెత్తున లేచిందని తన చేసిన త్యాగం ఊరికనే పోలేదని తన చేసిన తాగే ఫలితమే తెలంగాణ సహకారం అయిందని పేర్కొన్నారు

# అస్తిత్వ పరిమళం.. తెలంగాణ రాష్ట్ర అవతరణ

-ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 01 (తెలంగాణ పత్రిక):
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం 2 జూన్ ను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ప్రఖ్యాత అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం "తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం" చిత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మార్గదర్శనం, సకలజనుల ఆకాంక్ష, అమరవీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్ర అవతరణం అని పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రం, రైతుబంధు, రైతు భీమా, కాళేశ్వరం నీటిప్రాజెక్టులతో జలవనరులు, పాడిపంటలు



సస్యశ్యామలంగా.., మత్స్యపరిశ్రమ కళ్యాణాలక్ష్మి, షాదీముబారాక్, కిట్, ఎన్నో ప్రజాహిత సంక్షేమ పతకాలను రూపుదిద్దుకుంటు...అమలుపరుస్తూ బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్న సీఎం , మరెన్నో సమస్యలు పరిష్కరించవలసి ఉన్నవని తెలిపారు. అందులో ముఖ్యంగా నిరుద్యోగం, పరిశ్రమలకొరత, కొత్తరేషన్ కార్డులు మొదలగు సమస్యలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అధిగమించాలని, అనారోగ్య బాధితులను పరామర్శిస్తూ మతసామరస్యం కాపాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధైర్యాన్ని నింపారు. అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు శాంతి సౌభాగ్యలు కలగాలని, భారతావనికి మరియు ప్రపంచానికే తెలంగాణ రోల్ మాడల్గా నిలుస్తూ, ఆదర్శం కావాలని, మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారులు నహీంరుస్తుం, సీనియర్ అసిస్టెంట్ రజియ నేచర్ ఆర్టిస్ట్ రూబీనారుస్తుం, సాధిక్ మహ్మద్ రహీం ఎండి, తదితరులు ఉన్నారు.

# గార్లపాటి పావని పార్థివ దేహానికి నివాళులు

-మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 1:(తెలంగాణ పత్రిక):-
గార్లపాటి ఉమాకర్ రెడ్డి సతీమణి గార్లపాటి పావని ఇటీవల అనారోగ్య కారణాంతో మృతి చెందిన విషయం తెలిసిందే. వారి కుమారుడు, కుమార్తె విదేశాల్లో ఉండటంతో ఈ రోజు మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్లో గల మహాప్రస్థానం వద్ద అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక నాయకుల ద్వారా ఈ విషాదకర విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మహాప్రస్థానానికి చేరుకుని శ్రీమతి గార్లపాటి పావని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పావని ఆత్మకు శాంతి చేకూం ాలని, ఈ కష్టకాలంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం



ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి, తలకొల్ల శ్రీధర్ రెడ్డి, ఉప్పల శ్రీనివాసరావు, గంగుల బిక్షం, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతుబంధు డబ్బుల వివాదం.. కన్నతల్లిని హత్య చేసిన కుమారుడు

-నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధించిన న్యాయస్థానం

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

-రైతుబంధు డబ్బుల విషయంలో తలెత్తిన వివాదం కారణంగా కన్నతల్లిని కత్తితో హత్య చేసిన కుమారుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదు విధించినట్లు మెదక్ జిల్లా

-ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.



వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్01 (తెలంగాణ పత్రిక):

హవేళీఘనపూర్ మండలం తోగిట గ్రామానికి చెందిన పుష్టి నర్సమ్మ, లచ్చయ్య దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. నర్సమ్మ తల్లి పుష్టి బాలమణి మరణించడం, రెండో కుమారుడు అనారోగ్యంతో మృతి చెందడం నేపథ్యంలో రైతుబంధు డబ్బుల విషయంలో కుటుంబ సభ్యుల మధ్య తరచూ విభేదాలు నెలకొనేవి. ఈ క్రమంలో నర్సమ్మ కుమారుడు పుష్టి బాను ప్రసాద్ డబ్బుల విషయమై తల్లితో గొడవపడ్డాడు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో 2023 ఆగస్టు నెలలో ఆగ్రహానికి లోనైన బాను ప్రసాద్ కత్తితో తల్లిపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన నర్సమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి హవేళీఘనపూర్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ కేసు నమోదు చేశారు. అనంతరం మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్, సీఐ రాజశేఖర్ రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి, కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత సీఐ జార్జ్ కేసు విచారణ సందర్భంగా సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ ప్రాసిక్యూషన్ తరఫున బలమైన వాదనలు వినిపించారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు ఇతర ఆధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ, నిందితుడు పుష్టి బాను ప్రసాద్‌పై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించారు. దీంతో అతనికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ ఎండీ గౌస్, ప్రాసిక్యూషన్ బృందాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు

# పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

-వనమహోత్సవ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలి

-ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి ,జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ప్రజలందరూ చురుకుగా భాగస్వాములు కావాలని కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం రామారెడ్డి మండలంలోని రామారెడ్డి, గిద్ద గ్రామాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 1 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, వనమహోత్సవ మొక్కల నాటే కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కామారెడ్డి డివిజన్ అటవీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల అటవీ ప్రాంతం ఉందని, అందులో అనేక రకాల వృక్షజాలం, వన్యప్రాణులు ఉన్నాయని తెలిపారు. ఇటీవల పెద్దపులి కూడా ఈ ప్రాంతాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని, వనమహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఇంటింటా మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం లెమన్ గ్రాస్, కలబంద, ఇన్సులిన్ మొక్కలు తదితర ఔషధ మొక్కలను ప్రదర్శిస్తూ వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అలాగే మోదుగ విస్తరాకులు, ఇప్ప పూల సేకరణ ద్వారా టీ, ఇప్ప లడ్డూలు వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను



తయారు చేసి గ్రామీణ మహిళా సంఘాలకు ఉపాధి, ఆదాయ వనరులు కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు బండి ప్రవీణ్, మొగుళ్ల సరిత, మండల అభివృద్ధి అధికారి నాగేశ్వర్, ఎస్సై రాజశేఖర్, మండల పంచాయతీ అధికారి తిరుపతి రెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, అటవీ శాఖ అధికారులు ముబాషిర్, మమత, ఫరూక్, వేదాంతాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా జొన్నలు కొనుగోలు చేయాలి

-భారతీయ కిసాన్ సంఘ్ నాయకులడిమాండ్



కామారెడ్డి, జూన్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతులు పండించిన జొన్నలను ఆంక్షలు లేకుండా కొనుగులు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేసింది. బయోమెట్రిక్ విధానం తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంది. జొన్నల కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు. కొనుగోలు అనంతరం ఓటీపీ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు బయోమెట్రిక్ కావాలంటే.. కౌలు రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. భూమి కౌలుకు ఇచ్చిన వారు నగరాలు, ఇతర దేశాల్లో ఉంటే వారు వచ్చి వేలిముద్ర పెట్టడం ఎలా సాధ్యం అవుతుందన్నారు. కొనుగోలు చేసిన జొన్నలను తరలించడానికి లారీ డ్రైవర్లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. క్వింటాల్కు రూ.30 అదనంగా వసూలు చేస్తున్నారని, దీనిని కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు విఠల్ రెడ్డి, కార్యదర్శి శంకర్ రావు, ఆనంద్ రావు, రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయాలి

-టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు

కామారెడ్డి, జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో వివిధ కోర్సులను పూర్తి చేసుకున్నప్పటికీ వారి యొక్క సర్టిఫికెట్లను కళాశాలల నుండి విద్యార్థులు తీసుకోలేనటువంటి దుస్థితి రాష్ట్రంలో నెలకొని ఉన్నదని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బాలు తెలియజేశారు. కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని,విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నదని గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే అనుసరించడం సరికాదని అన్నారు.వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని లేకపోతే విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు టి సిద్ధమవుతుందని తెలియజేశారు. విద్యార్థులు నిరుద్యోగులను మోసం చేసినందుకే టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారని మరొకసారి అదే పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి తప్పదని అన్నారు.

# చాక్ పీస్ పై తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని చెక్కిన సూక్ష్మ కళాకారుడు రజనీకాంత్

ఓదెల జూన్ 01 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని చాక్ పీస్ పై 2.7 మిల్లీమీటర్ల ఎత్తు మరియు 0.6 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్నటువంటి తెలంగాణ అమరవీరుల సుఖాన్ని గోటిపై పెట్టే అంత సూక్ష్మ పరిమాణంలో సుమారు మూడు గంటలు పాటు శ్రమించి తయారు చేసి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తన సూక్ష్మ కళ ద్వారా తెలియజేశారు ఈ సందర్భంగా సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అమరులైన ప్రాణాలర్పించిన వారికి ప్రతీక గా నిలిచే తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని చాక్ పీస్ పై 2.7 మిల్లీమీటర్లు ఎత్తు మరియు 0.6 మిల్లీమీటర్లు వెడల్పు ఉన్నటువంటి తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని గోటిపై పట్టే అంత సూక్ష్మ పరిమాణంలో సుమారు మూడు గంటల పాటు శ్రమించి తయారుచేసి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తన సూక్ష్మ కల ద్వారా తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా గతంలో కూడా ప్రపంచంలోనే అతి చిన్న భారత జాతీయ పతాకాన్ని పెన్సిల్ గ్రాఫైట్ పై రూపొందించి క్రెడిన్సు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుకోవడం జరిగిందని మరియు సబ్బు బిళ్ళపై , క్యారెట్ పై మరియు ఆలుగడ్డపై చాక్పీసులపై వివిధ





పరిమాణాల్లో తెలంగాణ అమరుల స్థూపాన్ని చెక్కి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రాష్ట్రఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినందుకు సంతోషంగా ఉందని ఆడెపు రజనీకాంత్ తెలిపారు

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

-మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్



నంగునూరు, జూన్1(తెలంగాణ పత్రిక ):

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్ధూంపూర్ లో సోమవారం సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి నిరుపేద సొంత ఇంటి కల నెరవేరేలా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి శామంతుల లాస్య నర్సింలు, పంచాయతీ కార్యదర్శి గౌతం, వార్డు సభ్యులు పాకాల రాకేశ్, అచ్చిన హరికిషన్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు పలారపు పరమేశ్వర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది మధు తదితరులు పాల్గొన్నారు.

# విఓఏ ల సమ్మెకు సంఘీభావం తెలిపిన షేక్ మౌలాలి

-కనీస వేతనం రూ.26వేలు అందించాలని డిమాండ్

మాడ్గులపల్లి//నల్గొండ//జూన్ 1:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిశాఖ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు విశేష కృషి చేస్తున్న విఓఎ ల న్యాయమైన డిమాండ్ల ను తక్షణమే పరిష్కరించాలని మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విఓఎ లు చేపట్టిన 15వ రోజు సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి విఓఎ లతో కలిసి సమ్మె లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో గ్రామాలలో ప్రభుత్వా నికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ఉత్తమ సేవలు అందిస్తున్న విఓఎ లకు నెలసరి కనీస వేతనం రూ.26 వేలు అందజేసి,హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలన్నారు. అర్హులైన విఓఏ లకు సీసీలు గా పదోన్నతి కల్పించి,ఆరోగ్య బీమాసౌకర్యం కల్పించాలన్నారు.



విఓఎ లకు ట్యాబ్ సౌకర్యం కల్పించి తక్షణమే 58జీఓ ను సవరించి పని భారం తగ్గించాలన్నారు. మండుతున్న వేసవి ఎండల ను సైతం లెక్కచేయ కుండా తమ హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న విఓఎ ల న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రజా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఉద్యోగ భద్రత మాహక్కు నినాదంతో సమ్మె చేస్తున్న మాడ్గులపల్లి మండల విఓఏ ల సంఘం అధ్యక్షురాలు జిల్లా పుష్పలత, విఓఎ లు రేణుక, ఇందిరా, బొప్పని శోభ, కవిత, ప్రవళిక, ఊర.సైదమ్మ, సంతోషి, సోమయ్య, నీలాకుమారి, పావని, మాధవి, పద్మ, మీనా, నిఖిల, పార్వతమ్మ, జ్యోతి, లక్ష్మి, పద్మ, సైదమ్మ, జానమ్మ, శంకర్, కోటిరెడ్డి, యాదమ్మ, మహేందర్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం

-ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు శ్రీకారం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడానికి కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించారు. గ్రామంలోని పేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం కావడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధర కావ్య లక్ష్మణ్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకుడు అలువల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన పేదలకు చేరేలా అందరూ సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు.

# వడదెబ్బతో వృద్ధురాలు మృతి

లిలిమంగపేట, జూన్ 01:(తెలంగాణ పత్రిక)



భానుడి భగభగలకు మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురై ఒక వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తిమ్మంపేట గ్రామానికి చెందిన పల్నాటి సమ్మయ్య భార్య రమణమ్మ అనే వృద్ధురాలు తీవ్రమైన వడదెబ్బతో అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆమెను తక్షణమే మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఈరోజు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో రమణమ్మ మృతి చెందారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యేమదన్మోహన్ ఆధ్వర్యంలో700 ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు



కామారెడ్డి ,జూన్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో పేదల సొంతింటి కల సాకారమైంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఒకే రోజు సుమారు 700కు పైగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు సోమవారం ఘనంగా జరిగాయి.దరామారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బిట్ల రాజకళ, షేక్ షబీన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఈరోజు ప్రత్యేకమైన రోజు అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వందలాది కుటుంబాలు కొత్త ఇంట్లో అడుగుపెడుతున్నాయని తెలిపారు. ఒకే రోజు 700కు పైగా గృహప్రవేశాలు జరగడం నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సంక్షేమానికి సీఎం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం అమలు చేయాలి

-ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి జబ్బర్

కామారెడ్డి ,జూన్ 1, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎం సిపిఐ (యు)కేంద్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎం సి పి ఐ(యు) జిల్లా కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్ డీజిల్ సహాయం వాయువు ఎరువుల ధరల పెంపును ఉపసంహరించుకోవాలని అన్నారు నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణన్నీ నియంత్రించాలని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించాలని పేదవారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు అమెరికా ప్రతిపాదన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద నుండి వ్యవసాయ ఉత్పత్తుల పాడి ఉత్పత్తులు పండ్లు మరియు కూరగాయలను మినహాయించాలని కనీస మద్దతు ధర ఎంఎస్పికు చట్టబద్ధమైన హోదా కల్పించాలని,డాక్టర్ స్వామినాథన్ ఫార్ములా సీ 2 ప్లస్ శాతం ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా హామీ ఇస్తూ పండ్లు మరియు కూరగాయలతో సహా అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతులను ప్రకటించాలన్నారు కనీసం మద్దతు ధర కంటే తక్కువ చేసే ఏ కొనుగోలు నైనా శిక్షార్హమైన నేరంగా పరిగణించాలన్నారు వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ సీఏ సీపీలను చట్టమైన సంస్థగా మార్చాలన్నారు కార్మికులకు రైతులు 60 ఏండ్లు నిండిన తర్వాత నెలకు 20,000 చొప్పున సామాజిక భద్రత కల్పించాలన్నారు రైతు మరియు వ్యవసాయ కార్మికుల మొత్త రుణాన్ని మాఫీ చేయాలి అన్నారు మహిళలు ఆదివాసీ , అణగారిన వర్గాల పై జరుగుతున్న అత్యాచారాలు లైంగిక దాడులు మరియు హత్యలను అరికట్టి రాజకీయ అధికారంతో సంబంధం లేకుండా దోషులను శిక్షించాలన్నారు కాపాడాలన్నారు రాజ్యాంగ ప్రాథమిక హక్కులను పరిరక్షించి మరియు రాజకీయ లబ్ధి కోసం ఈ డి సి బి ఐ ఇతర సంస్థలను దుర్వినియోగం చేయడానికి అరికట్టాలన్నారు మీ పేపర్ లీకేజీ సీబీఎస్సీ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి దోషులను శిక్షించాలని గ్రామీణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు వీ జి ఆర్ ఏ ఎం జి ని రద్దు చేసి దాని స్థానంలో హామీతో కూడిన మరియు పెరిగిన వేతనాలతో కూడిన ప్రతిష్టమైన ఎన్జీ ఆర్ఈజీఏను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఉత్తర ప్రదేశ్ పారిశ్రామిక ప్రాంతాలలో ఆయన డిమాండ్ల కోసం నిరసన తెలిపిన కార్మికులను వేధించకుండా వారికి న్యాయం జరగాలని అన్నారు ఇరాన్ వెలుజుల అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ మరియు క్యూబా పై దాడి చేస్తామన్న బెదిరింపులను ఖండించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ(యు) జిల్లా నాయకులు నరేందర్ రఘుపతి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి



-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 1

మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జూన్ నాటికి పూర్తికావాల్సిన పనులు ఇప్పటికీ ఎందుకు పూర్తికాలేదని అధికారులను ప్రశ్నించారు. పనుల ఆలస్యానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, జూలై నెలాఖరులోపు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పినపాక నియోజకవర్గ రైతులే సీతారామ ఎత్తిపోతల పథకం కోసం తొలుత భూములు అందించారని గుర్తుచేసిన మంత్రి, ఈ ప్రాజెక్టు ద్వారా మొదటగా పినపాక నియోజకవర్గ రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, సాగునీటి వసతుల కల్పన ద్వారా వ్యవసాయాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఇప్పటివరకు రూ.10 వేల కోట్లు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలంటే ఇంకా రూ.9 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చొరవతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణ పనుల కోసం ఇప్పటికే రూ.4 వేల కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం, భూసేకరణ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తే వచ్చే ఏడాది నాటికి పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు . ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టు అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు పూర్తయితే 38 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం అందుబాటులోకి వచ్చి, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని విస్తారమైన ఆయకట్టుకు సాగునీరు అందించగలమని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువను ప్రారంభ స్థానం నుంచి చివరి వరకు పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో ఎక్కడైనా మట్టి పేరుకుపోయిన ప్రాంతాలు, జారిన గట్లు లేదా ఇతర అవరోధాలు ఉంటే వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో నీటి విడుదలకు ముందే కాలువలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా నిర్వహణ పనులను వేగవంతం చేయాలని, రైతులకు సాగునీరు సకాలంలో అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి సంధ్యా సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి







-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 1

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా స్థాయి పర్యావరణ పరిరక్షణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యతగా భావించి ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, సహజ వనరుల క్షీణత వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు . ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విస్తృతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1 నుండి 12 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రతి గ్రామం, విద్యాసంస్థలు , ప్రతి ప్రభుత్వ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, నాటిన ప్రతి మొక్కను పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమం విజయవంతమ వుతుందని అన్నారు. అనంతరం జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు తమ తమ పరిధిలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు 55 లక్షల మొక్కల నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, ఆ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 శాతానికి పైగా అటవీ విస్తీర్ణం ఉందని, అన్ని శాఖల సమన్వయంతో గత రెండు సంవత్సరాలుగా ఒక్క ఎకరం పోడు భూమి కూడా నరికివేయకుండా సంరక్షించగలిగామని తెలిపారు. జిల్లాలో పామాయిల్, జామాయిల్, వెదురు తదితర పంటల సాగు విస్తరించడంతో జిల్లా పచ్చదనంతో కళకళలాడుతోందని, రాష్ట్రంలో పచ్చదన పరిరక్షణలో జిల్లా రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు .ఈ సందర్భంగా ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన పర్యావరణ పరిరక్షణ గోడపత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. అనంతరం అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో భద్రతకు ఉపయోగపడే సేఫ్టీ కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమావేశంలో అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డిలో అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

**-లబ్ధిదారులతో గృహప్రవేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ,జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇళ్ల గృహప్రవేశాల మహోత్సవం సోమవారం కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని అడ్లూరి ఎస్సీ కాలనీ, వార్డు నంబర్–2లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణిలతో కలిసి లబ్ధిదారులు పెరుమాళ్ల లింగం, ఎల్లవ్వల నూతన



గృహంలో గృహప్రవేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో, కామారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తిచేసుకున్న ఇళ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సహకారంతో సొంత ఇంటి కలను సాకారం చేసుకున్న లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. గృహ నిర్మాణాలను విజయవంతంగా పూర్తిచేసుకుని గృహప్రవేశం నిర్వహించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులు తమ సొంతింటి కలను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పదార్థాలకు అడ్డాగా ఆరుట్ల వైన్స్

**-నిబంధనలు పాటించని వైన్స్ కి నోటీస్**
**-శ్రీ వారాహి వైన్స్ లో కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!**
**-బహిరంగంగా ప్లాస్టిక్ వ్యర్థాలు కాలుస్తున్న ప్రేక్షక పాత్రలో అధికారులు...!**

మంచాల జూన్ 01 (తెలంగాణ పత్రిక ):-

రంగారెడ్డి జిల్లా,మంచాల మండలం,ఆరుట్లలోని శ్రీ వారాహి వైన్స్ ఏర్పడి నెలలు గడుస్తున్న ట్రేడ్ లైసెన్స్ తీసుకోలేదని గ్రామపంచాయతీ నోటీస్ జారీ




చేసింది.గతంలోనే లైసెన్స్ కు అప్లై చేసుకోవాలని, పంచాయతీరాజ్ చట్టాలకు లోబడి పన్ను చెల్లించాలని నోటీసి ఇచ్చినా స్పందనలేదని మరోసారి నోటీసు ఇచ్చామని అధికారులు తెలిపారు.ఈ వైన్స్ లో నాణ్యత ప్రమాణాలు పాటించని,గుర్తింపు లేని వాటర్ బాటిల్లు,వాటర్ ప్యాకెట్లు అమ్ముతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి.అధికారులు తెలిపిన గడువులోపు లైసెన్స్ కి దరఖాస్తు చేసుకొని యెడల పంచాయతీరాజ్ చట్టం 2018 లోబడి చర్యలు ఉంటాయని నోటీసులో తెలిపారు.

# పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**-తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య**

నంగునూరు, జూన్1(తెలంగాణ పత్రిక):

గ్రామ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కనీస చొరవ తీసుకోక పోవడం దారుణమని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కోశాధికారి చిట్యాల కనకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చిట్యాల కనకయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు 40 సంవత్సరాలకు పైబడి పని చేస్తున్నారని చెప్పారు. మంచి నీటి సరఫరా, వీధిదీపాలు, ట్రాక్టర్ల నిర్వహణ, డంపింగ్ యార్డ్ అనేక పనులలో నిమగ్నమై గ్రామాలను



సస్యశ్యామలంగా ఉండే విధంగా చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల తలరాత మారని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికీ కనీస వేతనాలు అమలుకు నోచుకోని దుర్భర పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి పంచాయతీ శాఖను రివ్యూ చేస్తూ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తామని హామి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేకమంది చనిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విధానం వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయి తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి కనీస వేతనాలు రూ.26వేలుగా నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరారు. రెండో పీఆర్సీలో పంచాయతీ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కారో బార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి క్రమబద్ధీకరించాలని కోరారు. బీమా సౌకర్యం కల్పించాలని, దహన ఖర్చులకు రూ.30వేలు చెల్లించాలని, అన్ని సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కరించక పోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అవసరమైతే సమ్మెకు కూడా వెనకాడమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శిరుసనగండ్లలో అక్రమ మైనింగ్ కలకలం,నిబంధనలు బేఖాతరు

**-గ్రావెల్‌కు అనుమతులు.. నల్లమట్టి తరలింపు పై ఆరోపణలు**
**- అర మీటరు అనుమతి.. 10 అడుగుల లోతు వరకు తవ్వకాలు**
**-వే-బిల్లులు లేకుండా రవాణా, అధిక లోడుతో రోడ్లు దెబ్బతింటున్నాయంటున్న స్థానికులు**

జూన్ 1తెలంగాణ పత్రిక చారకొండ:

నాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలం శిరుసనగండ్ల శివారులోని చింతలకుంటలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలు వివాదాస్పదంగా మారాయి. మైనింగ్ శాఖ జారీ చేసిన అనుమతుల నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా నల్లమట్టిని తవ్వి తరలిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అధికారికంగా గ్రావెల్ (మొరం) తవ్వకాలకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇటుకల తయారీకి ఉపయోగించే నల్లమట్టిని పెద్ద ఎత్తున తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, చెరువు గర్భం దెబ్బతినకుండా కేవలం అర మీటరు లోతు వరకు మాత్రమే తవ్వకాలు నిర్వహించాలని సంబంధిత శాఖలు సూచించినప్పటికీ, ప్రస్తుతం అనుమతించిన పరిమితికి మించి లోతుగా తవ్వకాలు సాగుతున్నాయని చెబుతున్నారు. భారీ యంత్రాలు, టిప్పర్ల సహాయంతో



యుద్ధ ప్రాతిపదికన మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొంటున్నారు.

**రాత్రివేళలలోనూ తవ్వకాలా?**

నిబంధనల ప్రకారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, రాత్రి వేళల్లో కూడా తవ్వకాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని వారు అంటున్నారు.

**వే-బిల్లులు లేకుండానే రవాణా?**

ప్రతి టిప్పర్‌కు ఆన్‌లైన్ ట్రాన్సిట్ ఫారం (వే-బిల్లు) తప్పనిసరిగా ఉండాలని మైనింగ్ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అయితే చింతలకుంట నుంచి బయలుదేరుతున్న వాహనాలకు సరైన పత్రాలు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా నిర్దేశిత పరిమితికి మించి లోడుతో టిప్పర్లు నడుస్తుండటంతో పరిసర ప్రాంతాల రహదారులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొంటున్నారు.

**పొలాలకు ముప్పు ఉందంటున్న రైతులు**

చెరువులో అధిక లోతులో తవ్వకాలు జరపడం వల్ల సమీపంలోని వ్యవసాయ భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు నిర్మాణం బలహీనపడితే భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

**విచారణ జరిపించాలని డిమాండ్**

శిరుసనగండ్ల గ్రామాభివృద్ధి పేరుతో కాంట్రాక్టర్ రూ.20 లక్షలు అందిస్తానని ఒప్పందం చేసుకున్నాడనే ప్రచారం నేపథ్యంలో అక్రమ తవ్వకాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న స్థానికులు, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. చింతలకుంటలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# నర్కుడగ్రామం లో ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 01 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో ఇందిరమ్మ గృహాలను సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నర్కుడ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని తెలిపారు. సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నర్కుడ గ్రామ అభివృద్దే తన లక్ష్యమని నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వారి వద్దకు తీసుకు వెళ్లడమే తన



లక్ష్యమని తెలిపారు. నర్కుడ గ్రామంలో ఇందిరమ్మ గృహాలను ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు అందేలా చూస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మహేష్ ముదిరాజ్. వార్డు సభ్యులు కనకమామిడి విష్ణు పర్వతం వినోద్., కాంగ్రెస్ కార్యకర్తలు పాండు యాదవ్, జగదీష్ యాదవ్ భరత్, యాదవ్, దేవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రారంభం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టగా, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, గ్రామ కార్యదర్శి సప్న పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు గూడ బాలకిషన్--రమ్యశ్రీ, కూస తిరుపతి, ఉమారెడ్డి అనిల్--శైలజ, ఆవుల మల్లయ్య--కవిత, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కొండం శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# ఐదుగురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

ఐదుగురు దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించి.. వారి సమస్యకు పరిష్కారం చూపారు.కోనరావుపేట మండలం వట్టిమల్లకు చెందిన లింగంపల్లి లక్ష్మి, వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ కు చెందిన నాగుల అశోక్, కోనరావుపేట మండలం సుద్దాల కు చెందిన కుడుకల దేవయ్య, కోనరావుపేట మండలం నిమ్మపల్లి కి చెందిన ఇద్దగిరి లక్ష్మణ్, తంగళ్లపల్లి మండలం నర్సిములపల్లికి చెందిన సోమిరెడ్డి రాజు దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి రాగా, వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వారి ఇబ్బందిని తెలుసుకొని తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**లస్మక్కపల్లి గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్..**

-వీణవంక ప్రతినిధి, జూన్ 01( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో ఇటీవల లోకిని బొందవ్వ మరణించగా, సోమవారం గ్రామ సర్పంచ్ గెల్లు శ్రీనివాస్ మృతురాలి కుటుంబాన్ని పరమర్శించి, మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# దోమకొండలో ఆడంబరంగా ఇందిరమ్మ గృహాల ప్రవేశాలు



కామారెడ్డి ,జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల లోప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం సామూహిక ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు సాయంత్రం 5 తరువాత చేయడం జరిగింది. ఇందులో భాగంగా సంబంధిత సర్పంచులు ఉపసర్పంచ్లు పాలకవర్గ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు డ్వాక్రా మహిళలు ఎంపీడీవో ఎంపీవో పాల్గొనడం జరిగింది ఈ విషయంలో పేదవాని కళ నెరవేరిందని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# చర్మకారుల సంక్షేమానికి ఐక్య పోరాటం అవసరం

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్మకారుల జిల్లా సమావేశం నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 1 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్మకారుల జిల్లా సమావేశం ఆదివారం కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని ఎంఆర్పీఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అనుమల వీరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వేలేటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగపురి శ్రీనివాస్, జిల్లా సలహాదారు దాసరి సారధి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 25 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు అనుమల వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగపురి శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్ల పక్కన చెప్పుల మరమ్మతులు చేస్తూ జీవనం సాగిస్తున్న చర్మకారుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. లిడ్క్యాప్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన చర్మకారులు జిల్లాలో సుమారు వెయ్యి మంది ఉన్నారని, వారి హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులైన నిరుపేద చర్మకారులకు చేరేలా కృషి చేయాలని, అవసరమైతే భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇనుపనూరి బాబు, వలస సీతారాములు, పెద్దపూడి ప్రకాష్, దాసరి రమేష్, సత్తాల యశ్వంత్ కుమార్, అందాల ప్రసాద్, దాసరి వెంకటరమణ, దాసరి లక్ష్మి, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ నూతన ఎమ్మార్వోను కలిసిన రేషన్ డీలర్లు

కామారెడ్డి ,జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల తాసిల్దార్ గా వచ్చిన శ్రీమతి స్వప్నని సోమవారం దోమ కొండ మండల రేషన్ డీలర్ లు కలిసి శాలువాళ్ళతో సన్మానించడం జరిగిన ది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బిక్షపతి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస దోమకొండ మండలం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆశంశెట్టి పోచయ్య ప్రధాన కార్యదర్శి మన్నే మల్లారెడ్డి రేషన్ డీలరు లు శివరాజ్ చింతామణి పల్లి విద్యాధర ముత్యంపేట్ చిలుక నరేష్ నాగరాజు సురేందర్ రాము నాగయ్య మాణిక్యం పాల్గొని సన్మానించారు.

# జీవో నెం.17ను వెంటనే రద్దు చేయాలి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ జేఏసీ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల పట్టణ ప్రెస్క్లబ్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి కొంకటి శేఖర్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు, సరఫరా పనులకు సంబంధించి కాంట్రాక్టు విధానంలో తీసుకొచ్చిన కొత్త మార్పులు బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లకు అన్యాయం చేసేలా ఉన్నాయని ఆరోపించారు. జీవో నెంబర్ 17 అమలుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కాంట్రాక్టర్లకు లభించే అవకాశాలు గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంట్రాక్టు రంగాన్ని కొందరి చేతుల్లో కేంద్రీకరించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించిన ఆయన, ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అలాగే గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్, గోపాలరావుపల్లి సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్, ఉప సర్పంచ్ పొన్నాల నర్సింలు, మాజీ ఎంపీటీసీ శాగ దేవేందర్, నాయకులు లింగంపల్లి మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నివీర్‌కు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 8 మంది ఎంపిక

కామారెడ్డి , జూన్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అగ్నివీర్ నియామక పరీక్షల్లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. దేహదారుఢ్య, రాత, వైద్య పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి వీరు ఈ ఘనత సాధించారు. బీకాం సెకండియర్ విద్యార్థులు కార్తీక్, దత్తాద్రి, బీఏ ఫైనలియర్ చదువుతున్న సంగమేశ్వర్, సందీప్, బీఏ సెకండియర్ విద్యార్థి సతీష్, బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న జ్ఞానేశ్వర్, శంకర్, జైపాల్లు అగ్నివీర్కు ఎంపికయ్యారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిష్టయ్య విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కళాశాలలో పాఠ్యాంశాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన జనరల్ నాలెడ్జ్, విషయ పరిజ్ఞానాన్ని అందిస్తున్నామని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు కళాశాల పూర్వ విద్యార్థి అయిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి రాజేష్ దేహదారుఢ్య శిక్షణ అందించారని, ఎన్సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఏ.సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు సహకారం అందించారని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు బేరి రామచందర్ యాదవ్‌కు ఘన సన్మానం

-పుట్టా నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉద్యమకారులు మల్లికార్జున శర్మ అధ్యక్షతన.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 01.



శేరిలింగంపల్లి ఉద్యమకారుల సన్మాన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ పోరుబాట చేపట్టిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ తోపాటు ఉద్యమకారులను ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్, తెలంగాణ ఉద్యమకారుడు మల్లికార్జునశర్మ ఆధ్వర్యంలో నల్లగండ్ల బ్రిడ్జ్ ఐసిఐసిఐ బ్యాంక్ వద్దగల ఫంక్షన్ హాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉద్యమకారులకు ఘనంగా సన్మానించడం జరిగింది. శాలువాలతో ఉద్యమకారులకు మెంమోంటోలతో ప్రతి ఒక్కరికి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన ఉద్యమకారుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉద్యమకారులను గుర్తించి వారికి ప్రభుత్వం తగిన గౌరవం అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని రెండు వందల యాభై గజాలు ఇంటి స్థలం, గుర్తింపు పత్రం ఇవ్వాలని ప్రభుత్వానికి సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వెంకట్ రెడ్డి, మల్లికార్జున శర్మ నవత రెడ్డి మల్లేష్, ఆర్కే సాయన్న ముదిరాజ్, సంతోష్, గోవిందు చారి, నరసింహ చారి, ఉద్యమకారుల గురించి ప్రసంగించి ఉద్యమకారులకు న్యాయం జరగలేదని న్యాయం చేయాలని విన్నవించారు. ముఖ్యంగా పురుషోత్తం యాదవ్ తన సందేశంలో ఏ ప్రభుత్వాలు అయినా ఏ పార్టీ అయినా తెలంగాణను సాధించిన ఉద్యమకారులకు మర్యాదపూర్వకంగా చూస్తూ న్యాయం చేయాలని కోరుతున్నామని చెప్పారు. ఉద్యమకారులు కొంతమంది 1969 లోనూ 2001 నుండి 2014 వరకు ఉధృత ఉద్యమము చేసి కేసీఆర్ జయశంకర్ నాయకత్వంలో తెలంగాణ సాధించడం జరిగింది 1200 మంది ప్రాణాలను బలి ఇవ్వడమే కాకుండా 1969లో కూడా 370 మంది ప్రాణ త్యాగం చేయడం జరిగింది . 1949 నుండి 1953 ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ నిజాం నుండి విముక్తి కావాలని 1969 నుండి 1973 వరకు ఆంధ్ర వాళ్ళ నుండి విముక్తి కావాలని అదేవిధంగా 2001 నుండి 2014 వరకు సు దీర్ఘంగా పోరాటం చేసి ఉధృతంగా కేసీఆర్, జయశంకర్ నాయకత్వంలో సలహాలతో ఉద్యమించి రాష్ట్ర వ్యాప్తంగా కులాలకు మతాలకు అన్నింటికీ అతీతంగా పోరాడి తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు. నరేందర్ యాదవ్ తన సందేశంలో తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరగలేదు, కాబట్టి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి వేసిన కమిటీ ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని సభాముఖంగా కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా 1969, 2001, 2014 ఉద్యమంలో పాల్గొన్న ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఉద్యమకారులకు న్యాయం చేయాలని టిఆర్ఎస్ ప్రభుత్వం కానీ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం కానీ తెలంగాణ సాధించినందుకు గుర్తింపుగా సంపూర్ణ స్వాతంత్రం కొరకు ఉద్యమించినందుకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో సంతోష్ మిగతా వాళ్ళు కూడా ప్రసంగించారు. అందరు కూడా ఉద్యమకారులకు న్యాయం జరగాలని కోరడం జరిగింది. సామ వెంకట్ రెడ్డి వందన సమర్పణలతో సమావేశం ముగించారు. శేరిలింగంపల్లి ఉద్యమకారులు అందరు పాల్గొని సన్మాన సభను విజయవంతం చేయడం జరిగింది. నరేందర్ యాదవ్ తో పాటు మల్లికార్జున శర్మ, బేరి రామచంద్ర యాదవ్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, ఉద్యమ నాయకురాలు మమత, బాలరాజు, మల్లారెడ్డి, సామ వెంకట్ రెడ్డి, అందెల సత్యనారాయణ యాదవ్, పాశం రాజు యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, ఉద్యమకారులు అందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో ఘనంగా బొడ్రాయి పండుగ, బోనాల మహోత్సవాలు





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,జూన్ -01, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గ్రామ ఆరాధ్య దైవాల ఆశీస్సులతో బొడ్రాయి పండుగ, బోనాల మహోత్సవాలు గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. తేదీ 31-05-2026 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. బొడ్రాయి వద్ద అల్లనేరేడు, మామిడి ఆకులతో ప్రత్యేక పందిరిని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరిగమ్మ కాడ గొర్రెపిల్ల కట్ కార్యక్రమం, బొడ్రాయి జలాభిషేకం, బియ్యం సుంకు పట్టి బొడ్రాయి అమ్మవారి రూపు వేయడం, రాతిబోనం వండుట వంటి సంప్రదాయ కార్యక్రమాలు భక్తిపూర్వకంగా చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి భక్తులు బిందెల నీరు, కొబ్బరికాయలు, మంగళహారతులతో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.అలాగే గొర్రెపిల్లను గావు పట్టుట, పొలిమేర తిరుగుట, బలి కార్యక్రమాలు మరియు ఇతర ఆచార సంప్రదాయాలు ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు కొనసాగాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, ఉప సర్పంచ్ కుసుమ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ నాగయ్య, నాయకులు గూడ బాలకిషన్, చెంచు సంపత్, ఎల్ల కిషన్ రెడ్డి, అనుముల దేవయ్య, అనుముల అనంతరెడ్డి, ఉమ్మారెడ్డి అనిల్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలో భక్తి, సంప్రదాయం, సామరస్యం, ఐక్యతకు ప్రతీకగా బొడ్రాయి పండుగ వేడుకలు విజయవంతంగా నిర్వహించబడినట్లు గ్రామస్తులు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

